# పాపం సుబ్బులు

బి.వి. రమణమూర్తి




'అబ్బా! ఇంకా ఇరవైరెండుగంటలు'

—'ఛీ వెధవగొడవ! అసలు పెళ్లి లేకుండా పడుంటే నయం, ఇలా ఏడిచే కన్నా' కేలండరు ఉండచుట్టి గోడకేసి కొట్టింది సుబ్బులు.

'వెధవ రాతలూ వీళ్లూనూ, ఆషాఢానికే అధికం తగిలించాలా? మరో మాఘ మాసానికంటే వీళ్ల సొమ్మేం పోయిందో!' పంచాంగ కర్తల్ని కేలండరు పరిశోధకుల్ని తిట్టిపోసింది. వాళ్ల రాతలట్టుకుని కొత్తగా పెళ్లయిన తనలాంటి వాళ్లను విడదీసిన బామ్మలాంటి చాదస్తపు ళ్లని పళ్లమధ్యపెట్టి కరకర లాడించింది. వెళ్లి మంచంమీద పడి తలగడని వాళ్లోకి తీసుకుంది. ఆ దీ వేళ మరీ ముక్కివాసన కొడుతోంది. ఇన్నాళ్లూ తనకన్నీళ్లని పీల్చుకుని ఇంత లావయింది. గలేబు తన కాటుకనంతా పూసుకుని దెయ్యంలా తయారయింది. సుబ్బులు మారుద్దామను కుంది.

'ఒద్దు మీ ఆయనొచ్చినప్పుడు ఇదే వెయ్యి. ఇదేవిటని అక్కడపోదు. అడిగినప్పుడు చెప్పేయి ఆషాఢమాస మహాత్యం అని. ఈరెండు నెలలూ నాకళ్లు తుడిచి నా మూగవేదన ఇదే అర్థం చేసుకుంది అని' అంది మనస్సు అందుకనే ఊరు కుంది.

ప్రొద్దు ఎండ కిటికీలోంచి వచ్చి పొడుస్తోంది. కిటికీ తలుపులు మూద్దామను కుని వాత్తిగిలింది సుబ్బులు. ఆలోచన్లు లేవనీయలేదు.

సుబ్బులు, పెళ్లికిముందే చెప్పింది 'బామ్మా నేనిప్పుడప్పుడే పెళ్లి చేసుకోనే' అని. వాళ్ల బామ్మ ససేమిరా అంది.

'ఇప్పుడు కాపోతే మళ్లీ శ్రావణం వరకూలేవు ముహూర్తాలు. అందాక నేబతికుంటా ననేమిటి నమ్మకం?' అంది దినదినగండం అన్నట్టు మాట్లాడుతుంది. ఇలా ఎన్నిసార్లందో. ఆవిడ తన పంతం నెగ్గించుకోడానికదో హంక. ఏళ్లొచ్చేకొద్దీ విక్షేపంలా ఉంది.

'అమ్మకూడా బామ్మపక్షమే! నాన్నకి కూతుర్నెప్పుడొదిలించు కుందామా అని తొందర. జ్యేష్ఠమాసంలో పెళ్లి అయి

పోయింది. పదహారు రోజుల పండుగెళ్ళిందో లేదో ఆషాఢం వచ్చేసింది.

'వెధవాషాఢం—రెణ్ణెళ్ళు—ఎలాగో బాబూ!' అనుకుంది సుబ్బులు.

'హైదరాబాదొచ్చేస్తా నేనిక్కడ ఒకర్తినీ ఉండలేకపోతున్నా! అక్కడ మీ వాళ్ళో...' ఇంకా ఏవేవో రాసేసింది హైదరాబాదులో ఉంటూన్న వాళ్ళాయనకి. అక్కణ్ణుంచి ఉత్తరం ఆలస్యంగా తెచ్చినందుకు పోస్టుమేన్ని కవరు చింపుతూ తిట్టుకుంది.

'అత్తా, అల్లుడూ ఓ గడప దాటకూడదుట. మా అమ్మకిలాటి వాట్లో పట్టింపెక్కువ. బెంగెట్టుకోకు. పెద్దాళ్ళ కోసం కొన్ని ఒప్పుకోవాలి—నేనుమాత్రం నిన్నొదిలి...? అయినా భరాయించుకోవాలి ఒక్క రెణ్ణెల్లు సుబ్బులూ! ఆ తర్వాత మన్నెవరూ ఆపలేరు'—ఇదీ సుబ్బులూ వాళ్ళాయన కవర్లో చివర్న రాసింది.

ఒళ్ళు మండిపోయింది సుబ్బులుకి. కొత్తలోరాసిన ఉత్తరంమల్లే దాన్ని పది సార్లు చదవకుండానే వంటింట్లోకెళ్ళి మండుతూన్న పొయ్యిలోపడేసి గదిలోకొచ్చి తలుపు గడియపెట్టుకుని తలగడతో కళ్ళు తుడుచుకుంది. బామ్మ 'నన్జంపుకు తిన్నట్టే' అన్నాక లేచివెళ్ళి ఇంత తిన్నక్కా వచ్చింది మళ్ళీ గదిలోకి. రాయిచేసుకున్నా మనసు హైదరాబాదుకేసి వెళ్ళడం మానేదు.

'ఆయనకేం మగమహారాజు పుట్టింట్లో పెళ్ళాన్నొదిలేసి హాయిగా తిరగ్గలరు. నేనంటే రెణ్ణెల్ల భాగ్యానికి భయపడుతున్నాగాని ఆయన ఎన్నేళ్ళైనా ఉంటారు. ఆషాఢం ముందెట్టుకుని పెళ్ళెందుకంటే బామ్మ వినేదు. ఆవిడకేం? ఆవిడకా సాయిబాబా ఫోటో ఉంటే ఇంకేం అక్కర్లేదు. ఇవతల నేనెలా చచ్చినా ఇంట్లోవాళ్ళ కక్కర్లేదు; అనుకుందీవేళ. ఇలా అనుకున్న సుబ్బులు వాళ్ళాయన అక్కడెంత చిత్తయిపోతున్నాడో ఆలోచించలేక పోయింది.

అంత మాత్రంచేత సుబ్బులు స్వార్థపరురాలా?

ముమ్మాటికీ కాకపోవచ్చు ఆ బాధ అలాంటిది. అనుభవైకవేద్యం. ఆ స్థితిలో ఉన్న సుబ్బుల్లాంటి వాళ్ళని ఆషాఢ మాసం అసలింకో వైపునుంచి ఆలోచించనీయదు. అంతే!

అన్ని వైపుల్నుంచీ ఆలోచించేయడానికి సుబ్బులు అయిదోక్లాసు దాటలేదు పంచకావ్యాల్లో రెండింటినో మూడింటినో కొంచెం కొంచెం కెక్కరించింది: సంగీతంలో ఫిడేలుకమాన్ను రెండింటిని విరగ్గొట్టింది. ఇదేం కాదని మెట్రిక్‌పరీక్షకి కట్టింది.

ప్రైవేటు మాస్టరు బొత్తిగా కుర్రాడు దొరికాడని వాళ్ళనాన్న ఇదవుతోంటే 'అలా అయితేనే మంచిది, బాగా చెప్తాడు' అనేసి నాలుక్కొరుక్కుంది అనక. నాన్న కుర్రాడన్నాడుకాని నాకన్నా నాలుగైదేళ్ళు పెద్దే అని పసికట్టేసింది అతన్ని చూడగానే. తన్నిచూసి తలట్టుకెళ్ళి భూమిలో పాతేసుకుంటూంటే పాతికేళ్ళు ఎలా వచ్చాయా ఈయనగారికి అనుకుంది సుబ్బులు. మూణ్ణెల్లు ఎబిసిడీలు దిద్ది కొరకలేక 'కొత్తపాఠాలు చెప్పు నేనీ అక్షరాలు దిద్దను' అనేసింది ఓనాడు. పాతికేళ్ళ కుర్రమాస్టారు '?' మార్కేసుకుని ఉండిపోయాడు. 'నీకే నేనెప్పాల్లా వుందే' అనుకుని నవ్వేసింది సుబ్బులు. అత వచ్చేవాడు. సుబ్బులుకి చదువొచ్చేది కాదు. లతను వెళ్ళేవాడు. సుబ్బులుకి ఏడుపొచ్చేది. ఇలా కొన్నాళ్ళయాక వాళ్ళనాన్న కోనాడు దుర్బుద్ధిపుట్టి తలుపు సందులోంచి చూసేశాడు మెట్రిక్ మేస్టారితల సుబ్బులివాళ్ళో ఉండడం. అనక మేస్టారు మెట్లు దిగుతూంటే కూతుర్ని గట్టిగా కూకలేశాడు 'ఆ అబ్బాయి నీకు నచ్చాడా లేదా ఒక్కమాటలో చెప్పు' అని.

'నీ ఇష్టం నానా' సుబ్బులు గబుక్కున వాళ్ళమ్మ తెర వెనక్కాల దాక్కుంది. అంతే! సుబ్బారావు బి ఏకి హైదరాబాదులో ఉద్యోగం వేయించేశాడు అనక సుబ్బుల్నిచ్చి కట్నం ఎగగొట్టేశాడు. ఆషాఢం వచ్చేసి వాళ్ళ ప్రైవేటుకి అడ్డంగా నిల్చుందిప్పుడు

'అమ్మని రమ్మని అన్నయ్య ఉత్తరం రాసినా బాగుండిపోను. పెళ్ళాం పురిటికి తప్ప ఇంకెందుకు రమ్మనడు ఆయనగారు. — పోనీ అక్కయ్యేనా అమ్మని రమ్మనకూడదూ? ఆవిడవసరం వచ్చినప్పుడొచ్చి అర్నెల్లు తక్కువుండదూ? అమ్మని తీసుకెళ్ళి ఈ రెణ్ణెల్లూ ఉంచుకో కూడదేం' అనుకుంది చాలా సార్లు సుబ్బులు ఇలా అనుకోడంలో అర్థం లేకపోలేదు. అమ్మని అటు పంపించి ఇటు హైదరాబాదునుంచిఆయన గార్ని తెప్పించుకోవచ్చుగదా అని ఆశపడింది. ఓ నాడు పక్కనచేరి మెల్లిగా అడిగేసింది కూడానూ.

'పోనీ తిరుపతి వెళ్ళిరాకూడదుటే అక్కయ్యగారింటికి, దేవుణ్ణి కూడా చూడొచ్చు ఇంచక్కా' అన్జెప్పి.

'నా కిప్పుడేం వోపిక లేదే సుబ్బులూ' అనేసిందావిడ సుబ్బులి మనస్సు తెల్సుకోకుండా. 'ఛీ పెద్దాళ్ళింతే' అనుకుని లేచ్చక్కా వచ్చేసింది అక్కణ్ణుంచి.

వీళ్ళకన్నా ఎక్కువ పట్టింపులా ఉంది ఆయనగారికి. ఆషాఢం ఆషాఢం అంటూ ఉత్తరం అంతా తెగ రాసేస్తారు. ఆషాఢభూతిగాడికి అందరి అల్లుళ్ళూ భయపడుతున్నారా?

పక్కింటి ప్రసూనాంబ మొగుడు మెడికల్ రిప్రజెంటేటివ్. వారానికోసారి వచ్చి దాంతో హాయిగా కబుర్లు చెప్పేస్తాడు మొదట్లో 'ఆగాగు, ఆషాఢం!' అన్నారు ఆ యింట్లో ముసలాళ్ళు.

'గాడిదగుడ్డు! నాకలాంటి పట్టింపుల్లే' వనేసి ప్రసూనం పమిటపట్టుకుని ఇంట్లో కొచ్చేశాడు. కొత్తల్లుడు, కాదంటే కోపం వస్తుందని కుక్కినపేనుల్లా ఊరుకున్నారు వాళ్ళంతా.

ఈ పక్కింటి ఈశ్వరి మాత్రం? మొగుణ్ణొక్కక్షణం వదల్డంలేదు. వాళ్ళ నాన్న కొంచెం ఛాందసుడు మూలాని వీధి గది ఖాళీచేసి అల్లుణ్ణి కనిపెట్టుకుని కూతుర్ని అక్కడే ఉండమన్నాడు.

సుజాత జాతకమే జాతకం. వాళ్ళింట్లో వాళ్ళు 'ఆఁ సింగినాదం, అదీకాషాఢానికేం పర్లేదులేస్తూ, రా లోపలికి' అనేశారు అల్లుణ్ణి.

ఊరంతా వొప్పుకుంటే తనకొక్కర్తికే వచ్చింది. అందుక్కారణం బామ్మ!

'మనంకూడా మారిపోదాం, రమ్మని ఉత్తరం రాద్దామే మిటతనికి' అని నాన్నంటే 'కలి! ఘోరకలి! నేనింకా బ్రతికున్నా(నా' అని ఇంత గొంతుకెట్టి

ఆలోచించింది. రావద్దనే రాసేశాడు నాన్న గడిచిన గడ్డురోజులు తల్చుకుంటూ గడియారంకేసి చూసింది సుబ్బులు.

'ఇంకా ఇరవై గంటలుందా?' అనుకుంది వీధిలోకి చూస్తూ. ఎదురింటి సరస్వతి తనని చూసే కాబోలు మూతి తిప్పుకుని వెకిలిగా నవ్వుతోంది.

'గుర్రాలక్కా! విరగబడకు! నీ మొహానికి పెళ్ళయితే మొగుడంటే తెల్సొస్తుంది. ఆషాఢం అడ్డురాకుండా ఉంటుందా అదీ చూస్తాను' అనుకుంది సుబ్బులు తన మొహం ఇటు తిప్పేసుకుని.

సుబ్బులుకి సరస్వతికి ఎప్పుడూ పడదసలు. వెనక జరిగిన గొడవతో దాని మొహం చూడ్డానికి కూడా డోకు సుబ్బులుకి.

సరస్వతి పి. యు. సీ, తప్పింది. అంతమాత్రంచేత సుబ్బులుకన్నా గొప్పదయిపోయినట్టు కనిపించినప్పుడల్లా నవ్వేస్తూంటుంది. అదోనాడు ఏమున్నట్టు వాళ్ళవీధి గదిలో కూర్చుని సుబ్బులు గదిలో సీక్రెట్ పసికట్టేసింది. సుబ్బారావు నోటికి అధరామృతం అందిస్తూన్న సుబ్బులి మొహం ఎర్రబడిపోయింది. కిటికీ తలుపులు ఛెళ్ళుమని కొట్టేసినట్టు వేసేసింది. అప్పటికింకా సుబ్బులు పెళ్ళి నిశ్చయం కాలేదు. అందుకేమో, నవ్వుతుంది సరస్వతి. అందుకే సుబ్బులు దాంతో కల్లోకూడా మాట్లాడదు. సరస్వతి అంత తొందరగా వొదిలించుకునే

# పాపం సుబ్బులు

రకం కాకపోడం మూలాన ఓనాడొక్కత్తీ ఉన్నవేళ చూసి 'ఇదేం దొబ్బిడాయే సుబ్బులూ నాతో మాట్లాడ్డం మానేశావ్' అని అడిగేసింది. అయిదు నిమిషాల తర్వాత నిజం చెప్పేసింది సుబ్బులు 'నువ్వు వెకిలిగా నవ్వుతావు. నీ నవ్వు చూస్తే కంపరం ఎత్తినట్టుంటుంది నాకు. నీతో మాట్లాడ్డమే అసహ్యం నాకు' అని. సరస్వతి లేచ్చక్కాపోయింది. అప్పట్నుంచి ఆ ఇద్దరికీ మాటలు పడిపోయాయి. అయితే ఆపిల్ల మనసులో ఏదో పెట్టుకుని నవ్వుతూ సుబ్బుల్ని ఉడికిస్తూనే ఉంది. సాధిస్తోందనుకున్నా తప్పులేదు. సుబ్బులి మనసు సరస్వతి మీంచి సుబ్బారావుమీద కెగిరింది.

తనెన్ని ఉత్తరాలురాసిందీ రెణ్ణెల్లలోనూ ! ఆ మనిషి కదేం బిడియమో తను రాసిన ఉత్తరాలన్నీ చెత్తబుట్టలోకి తోసేసి అర్థంలేని చెత్తరాతలు రాస్తాడు తనకి. అసలా మనిషే ముందుకొచ్చి 'అధికం లేదు ఆషాఢం లేదు. రా సుబ్బులూ!?' అని చెయ్యట్టుకుని లాక్కుపోవల్సినమాట. తనాడదయిపోయింది. బొత్తిగా నోరు లేందయిపోయింది. అక్కడికీ ఉత్తరాల్లో సిగ్గు విడిచి అన్నీ విడమర్చింది.

'మా వాళ్ళేం అనుకోరు చక్కా వొచ్చేయండి' అంది వో ఉత్తరంలో.

'మా అమ్మ నిన్నూ నన్నూ బతకనియ్యదు. తరువాత నీ ఇష్టం' సుబ్బారావు ఉత్తరంలో సారాంశం.

'అంతగా అయితే మీరు ఫలానా చోటికి రండి. నేనూ ఫలానా చోటికొస్తా. అట్నుంచి ఇద్దరం ఇంచక్కా ఎటేనా ఎగిరి చక్కాపోదాం' ఇంకో దాంట్లో సుబ్బులి సలహా.

'ప్రశాంత సాగరంలోకా? తుఫాను సముద్రంలోకా ? — చంద్రమండలంలో ధూళీదూగరా తప్ప రాసుకు తిరగడానికేంలేదుట సుబ్బులూ' సుబ్బారావు ఇన్‌లేండ్‌కవర్లోని వేళాకోళం.

ఈ ఉత్తరం చదివి సుబ్బులు మొగుడితో 'జత వచ్చి' కొట్టేయాలనుకుంది, వారం రోజులూరుకుని ఇంక ఊరుకోలేకపోయింది.

'మీకన్నా ఈశ్వరి మొగుడు నయం. ప్రసూనాంబ మొగుడు ప్రయోజకుడు. సుజాత జాతకం మంచిది. నాది దరిద్రగొట్టు జాతకం' అని దెప్పి పొడిచింది (కలంతో).


'నా జాతకం మంచిది. నా పెళ్ళాం మంచిది. నేన్జెప్పినట్టు వింటుంది. నిన్ను నువ్వే పొడుచుకోకు' మళ్ళీ పొడిచాడు.

నాలుగు రోజులాలోచించింది సుబ్బులు. పాళీసన్నంగా అరగదీసింది. నాగాస్త్రం సంధించింది సుబ్బారావుని లాక్కురమ్మని. దాని చివర్లో ఉత్తరం రాసిపెట్టింది.

'నా కొంట్లో బాగుండలేదు. ఇక్కడ డాక్టర్లు 'లాభంలేదు. ఏ హైద్రాబాదో తీసుకెళ్ళి పెద్ద డాక్టరికి చూపెట్టండి' అన్నారు. అమ్మా నాన్నా ఖంగారు పడుతున్నారు. తర్వాత మీ ఇష్టం! నా చివరి చూపుకి నోచుకోమని నేన్జెప్పను. తర్వాత మీ అదృష్టం.' అని.

సుబ్బారావు అమాయకుడని సుబ్బులనుకుంటే అది పొరపాటే! తనకి ప్రెయివేటు చెప్పలేక తన చేత చెప్పించుకున్న పాతమనిషిక్రింద అతగాడిని జమ కట్టడం సుబ్బులి శుద్ధ పొరపాటు.

హైద్రాబాదు వెళ్ళిన మూడోనాడె సుబ్బారావు భౌతికంగానూ మానసికం



గానూ చాలా ఎదిగిపోయాడు. లావుపాటి లాగుల్నీ సన్నపడి పోయాయి. సన్నపాటి మనిషీ లావయిపోయాడు. ఆఫీసులో నలుగురాడాళ్ళమధ్య సీటు అతనిది. వాళ్ళ మనస్తత్వం చదివేశాడు. వాళ్ళనెలా ఉడికించాలో ఊరుకో పెట్టాలో కనిపెట్టేశాడు. వాళ్ళచేత ఎలా పనిచేయించుకోవాలో నేర్చేసుకున్నాడు. ఆఫ్టరాల్ సుబ్బులుకి అన్సరివ్వలేడూ? సుబ్బులి పత్రమో లేఖో?—పోస్ట్‌మేన్ ఉత్తరం ఇస్తుండగానే అదెక్కణ్ణుంచి వొచ్చిందో దాంట్లో ఏముందో, దానికేం జవాబివ్వాలో ఊహించేశాడు. గరుడాస్త్రం ప్రయోగించాడు. అదెళ్ళి సుబ్బులి పెన్ను పాళీని విరగ్గొట్టి సిరా తాగేసింది.

'...ఇప్పుడే అన్నీ నేర్చుకుంటున్నాను. దానికితోడు టెంపరరీ ఉద్యోగం, నీమనసందుకుని పరుగెట్టుకొస్తే ఏమవుతుందో నేనెప్పను, నువ్వాలోచించు. నీకు పెళ్ళాంకావాలా ఉద్యోగం కావాలా అని చిర్నవ్వులో కొశ్చనెయ్యడు మా ఆఫీసరు. ఏదో ఒక్కటే కోరుకో అంటాడు. మనిషి నిక్కడున్నానన్న మాటేగాని మనసంతా నీ మీదే ఉంది. బెంగెట్టుకుని దీర్ఘంగా జబ్బు తెచ్చుకోకు. పోనీ వెధవ ఉద్యోగం పోతే పోయింది, పిల్లనివ్వగా లేంది మీ నాన్న పోషించలేడా అనుకుంటూ వస్తా. రైల్లో వద్దామనుకుంటే శార్ట్ సెల్లు చేరేవరకూ నమ్మకంలేదు (రైల్లు ప్రమాదా లెక్కువ.) బస్సులో రకూడదా అంటే తెలంగాణా వాళ్ళు తేరిగ్గా విడిచిపెట్టరు. శ్రావణం రానీ టాక్సీలో వొస్తా' అని రాశాడు.

'శ్రావణంకాదు నా శ్రాద్ధం' అనుకుంది సుబ్బులు—'వెధవ ఉద్యోగం ఆయనొక్కరే చేస్తున్నట్టు. వోడికింద బండచాకిరి చెయ్యకపోతే పొట్ట గడవదా, వాది లేసి చక్కారండి ఆ జీతం బత్తెం నేనిస్తా' అని రాసేద్దామనుకున్నంత కోపం చక్కా వొచ్చింది సుబ్బులికి. అలా రాసినా వొస్తాడన్న నమ్మకమూ లేదు. ప్రెయివేటు చెప్పించుకున్న రోజుల్లో మెతకమనిషిలా కనిపించాడు. పెళ్ళయిన తర్వాత రాను రాను పేట్రేగిపోతున్నాడు.

'ఛీ అసలీయన్ని పెళ్ళాడ్డం...' తల కొట్టుకుంది సుబ్బులు ఇంత ఘోరంగా

## పాపం సుబ్బులు

ఆలోచిస్తున్నందుకు. ఖాళీగా కూచుంటే దెయ్యంబుద్ధులు—పాపం ఇయన్ని పట్టుకుని ఎంతెంత మాటలనుకుంది? సుబ్బారావుమీద జాలీ వొచ్చింది సుబ్బులికి.

'ఆయనమాత్రం ఏం చేస్తారూ? ఒక్కరూ అక్కడెంత ఇబ్బంది పడుతున్నారో పాపం— ఉండికూడా లేనట్టు ఝాను' తనమీదే కోపగించుకోబోయి మానేసి టేబులుమీద పుస్తకం అందుకుంది. తెలుగు టీకాతాత్పర్యంతో ఉన్న మేఘసందేశం అది. అప్పుడప్పుడు అదే తిరగేస్తోంది కాలక్షేపం కోసం. ఇప్పుడూ అదే చదవబోయింది యక్షుడు పెళ్ళాం కోసం ఈ ఆషాఢంలో ఎంత తపించిపోయాడో గుర్తొచ్చేసరికి పుస్తకం అవతల పారేసి లేచి కూర్చుంది. తనెంతగా కుమిలిపోతోందో చూస్తూకూడా చలనం లేని వాళ్ళాయన ఫోటోమీద మండిపడిపోయింది మళ్ళీ.

'మగాళ్ళందరూ మంచివాళ్ళే, ఒక్క మా ఆయన తప్ప' అనుకుంది ఓమాటు.

'ఆయనకిమాత్రం తనమీద ప్రేమ లేదూ, ఏదో పెద్దాళ్ళ మొహం చూసి మొహమాటపడి చెప్పలేకపోతున్నారుగనీ ఆడపీనుగని నాలాంటి వాళ్ళే నోటికొచ్చినట్టు వెళ్ళబోసుకుంటారుగాని, మగాళ్ళు ఓపట్టాన మాటల్లో దొరికిపోరు. వారూ అంతే!' అనుకుంది మళ్ళీ.

అయితే తప్పెవరిది? తన్నిలా ఒంటరిగా కూచోపెట్టి ఎవరేడిపిస్తున్నారూ?

అమ్మా?—.ఆవిడగారు నాన్న నోరు మూసుకోమంటే కిక్కురు మనదు. ఫో అవతలికి అంటే వంటింట్లోకి వెళ్ళి ఏడుస్తుంది.

పోనీ నాన్నా?—'ఇలా చేస్తాను' అంటాడాయన. 'అలా చేస్తే నా మీదొట్టే' అంటుంది బామ్మ. ఇంకాయన ఆపని ముట్టుకుంటే ఒట్టు. వీళ్ళిద్దరికి స్వంత పెత్తనాల్లేవు.

బామ్మ?—అవునదే! దాని నోటికి హద్దూ పద్దూ లేదు. ఆనోటికే ఇంట్లో అంతా హడలి చస్తుంటారు. అందర్నీ హడలికొట్టి చంపే అధికారం దానికెవరిచ్చారూ? అరవైదాటి ఆవిడ బుర్ర చెడిపోయింది. అరవైలోపునే అందరూ రిటైరయిపోతోంటే ఆవిడగారు గిరిటి పెత్తనం వొదలక ఒట్లేసి నోరు మూయించేస్తోంది అందర్నీ. ఆవిణ్ణి దింపేసి అమ్మో, నాన్నో పెత్తనం చెయ్యాల్సిందే! తన పిచ్చిగాని వాళ్ళేం చెయ్యలేరు తనేనయం అప్పుడప్పుడు 'నీ ఒట్టు తీసి గట్టునేశా, మళ్ళీ నువ్వా మాటంటే నీ మీదొట్టే' అనేస్తుంటుంది. ఇలా ఆలోచిస్తుండగానే సుబ్బుల్ని వాళ్ళ బామ్మ కేకేసింది. ఆ విసురుమీద వంటింట్లోకొచ్చి నాలుగూ దులిపేద్దామనుకుంది. ఆవిడ నవ్వు మొహం చూసి ఒక్కమాటే అనగలిగింది.

'ఒసే బామ్మా! శ్రావణం వొచ్చాక ఒక్క క్షణం నేనిక్కడుండను హైదరాబాదు వెళ్ళిపోతా! దీనికి ఇంకోలా నువ్వేం జెప్పినా నామీదొట్టే' అనేసింది బామ్మ నోటికి చిట్టుమోర బిగించి.

'మొగుణ్ణి కొంగుని కట్టుకుందువు గాన్లే, ముందా ములక్కాడ బాగుచెయ్' అందావిడ నవ్వుతూ. బామ్మ ఇంకేం కామెంటు చెయ్యక వీసా ఇచ్చేసినందుకు మురిసిపోయింది సుబ్బులు. ములక్కూర బాగుచేతకి కూచుంది. బామ్మ పోపు కలియబెడుతూ చురక వేయడం ప్రారంభించింది.

'మేమూ చేశాం కాపురాలు, ముందరే ఇంత తొందరపడ్డామా? ఎక్కడా వినలేని సోద్యం! ఇలా అయితే మగాడిదృష్టిలో లోకువయిపోమూ వెర్రిపిల్లా!' సుబ్బులూ వాళ్ళబామ్మ.

'మరేం పర్లేదు'—సుబ్బులు.

'అనలాషాఢం—మూఢం అని ఎందుకన్నారో ఏవన్నా తెల్సా నీకూ?'

'నాకన్నీ తెల్సు—నువ్వేం చెప్పక్కర్లేదు'

'అత్తా అల్లుడూ ఓ గడప దాటకూడదన్న వొంకని నిన్నూ మీ ఆయన్నీ ఓరెణ్ణెల్లు దూరంగా ఉంచడానికే!'

'దానివల్ల నీకేం జరిగింది?'

'దాంతో నువ్విక్కడ నీ మొగుడక్కడ ఒకళ్ళకోసం ఇంకొళ్ళు బెంగెట్టుకోవాలనే!'

'నీ కక్ష తీరిందా?'

'మనస్పర్ధలు పోయి మరింత ఇష్టపడతారు. అపేక్షలు గట్టిపడతాయి, అంతా మీ మంచికే!'

'నే నన్నమ్మను'

'ఎండలు వెళ్ళగానే వర్షాలొచ్చు కుంటాయి. శ్రావణంతో బాటు మీ ఆయనా దిగులాడు'

'నీ కబుర్లు నే నెరగనివి కావు'

'ఆషాఢంలేదు భీషణం లేదనే వాళ్ళని ఆషాఢభూతి అంత గమ్మున వొదిలేయడు. సీలుమాసుకుని ఓ నెలేనా విడదీయక మానడు – త్వరగా బాగుచేసేయ్ పోవు మాడుతోంది' మంగాకుల మీద సాలె గూళ్ళు తుడిచేస్తూ సుబ్బులు తన మనస్సులో గూడుకట్టుకున్న బాధల్ని తుడిచేసుకో బోయింది 'ఆషాఢభూతి అంత గమ్మున వొదిలేయడు — బామ్మ చెప్పిందాంట్లో కొంత నిజముంది. కొంత కోసిందనిపించింది. తన నూరుకోబెట్ట డానికే ఈ సోది' అనుకుంది.

'శ్రీకాకోళం అనుకుంటున్నావేమో బామ్మా! శ్రావణం వొచ్చిందంటే నీ మాటొక్కటి వినేది లేదు ఆఁ' అంది

'మీ అత్తగారు శ్రావణపట్టి తెస్తారు అది పెట్టుకుని శ్రావణమాసం నోము పట్టాలి'

'నాకేం అక్కర్లేదు'

'అవ్వ — అన్నింటికీ పంతాలే'

'అదికాదే బామ్మా...పాపం ఆయన ఒక్కరూ అక్కడ హోటలుకూడుతో ఇబ్బంది పడిపోతున్నారుట'

మొగుడిమీద మనసు తిరిగిన ప్రతీ ఆడపిల్లా పుట్టింటివాళ్ళతో ఇలాగే మొర పెట్టుకుంది. సుబ్బులనడంలో వింతేమీ లేదు.

'మరేం చిక్కిపోడులే ఇంతోటి మొగుడూ, శ్రావణం వెళ్ళేక నువ్వెళ్ళి ఉడ బెట్టి ఊదేద్దువుగాని' అంది బామ్మ నవ్వేస్తూ సుబ్బులికి కోపం వచ్చేసింది చటుక్కున

'నేను బాగుచెయ్యను — చేసుకో!' అని వచ్చేసింది వాకట్లోకి. ఎదురింటి సరస్వతి ఇటు చూస్తే నవ్వుతోంది.

పీఠతలుపులు దభేల్న వేసేసి గదిలోకి వచ్చేసింది సుబ్బులు

ఎదురుగా గోడమీద సుబ్బారావు నవ్వుతున్నాడు.

'అందరూ నన్నుచూసి నవ్వేవాళ్ళే!' మంచంమీద బోర్లాపడిపోయి గంటల తరబడి ఏడ్చేసింది.

'ఇంకొక్క పన్నెండు గంటలు. ఎలాగో అబ్బా!' అనుకుంది తలగడతో మొహం ఒత్తుకుంటూ. ముక్కుకంపు ముక్కులో కొచ్చి డోకొచ్చినట్టయితే తలగడాని మంచం క్రిందికి విసిరేసింది. అది పడి పోతూ 'నన్ను మీ ఆయనకి చూపించవా' అని అడిగినట్టనిపించి నవ్వుకుంది సుబ్బులు. టేబుల్ లైటు వేసుకుని వాళ్ళాయన రాసిన ఉత్తరాల బొత్తిని గుండెల కద్దుకుంది. చదివినవే మళ్ళీమళ్ళీ చదివే సరికి పొడికళ్ళు పడిపోయాయి. మనసు బరువెక్కడంతో పరుపుమీద పడిపోయింది. తనికేంకానట్లు మెదడు తనపని చేసుకు పోతోంది.

'ఆయనేం చేస్తుంటారో ఈ సమయంలో!' అనుకుంది సుబ్బులు ఆవలిస్తూ.

మధ్యాహ్నం పేపరు చూస్తూ వాళ్ల నాన్న దుర్వార్త చదివేశాడు అందరూ వింటూండగా సుబ్బులుకో పట్టాన అర్థం కాపోతే 'అదే సుబ్బారావు పన్జేసే ఆఫీసుని ప్రజాసమితివాళ్ళు తగలేశారు' అన్నాడు తేలిగ్గా నవ్వేస్తూ. ఆ పిల్ల ఏడుపాపుకుని రెట్టించి అడుగుతే 'ఆఫీసు అన్నానుకాని, ఆఫీసులో వాళ్ళనన్నానా' అంటూ జోక్ చేశాడాయన.


'అంతవరకూ రానిస్తారా మన మంత్రులూ, పత్రికల్లో ఖండించి పారేయరూ!?' అన్నాడు గుప్పిళ్ళు బిగిస్తూ.

'పోనీ ఆయన్ని వొచ్చేయమని రాసేస్తే...' పూర్తిగా అనకుండానే సుబ్బులూ వాళ్ళ బామ్మ అడ్డంవొచ్చి 'ఆషాఢమాసం ఇవ్వ డెలా వొస్తాడే ఇక్కడికి' అంది.

'నువ్వూరుకో బామ్మా. నీకేం తెలీదసలు ఆ హొంటెల్లు తప్ప. ఆయనేం అవస్థ పడుతున్నారో అక్కడ' అంది ఎక్కుతూ. బామ్మతోబాటు అమ్మానాన్నా ఏకమయి నవ్వేశారు. అందుకే ఏడ్చింది చాలా సేపు. రాత్రి భోజనం చెయ్యనందికాని బామ్మ ఒట్టేసి తినిపించింది.

'ఇంకా పదిగంటలు – వెధవ గడియారం దీన్ని అమ్మేస్తేగాని ఆషాఢభూతి వొదల్డు' అనుకుంది పక్కమీద దొర్లుతూ. ఈ రెణ్ణెల్లూ తనెంత గిలగిల్లాడిపోయిందో ఆ భగవంతుడికి తెల్సు. ఎక్కడో భాగ్యనగరంలో ఉన్న ఆయనగారికేం తెల్సు? తెలుస్తే తన్రాసిన మొదటుత్తరానికే పరుగెత్తు కొచ్చును. రాసే, ఆ మనిషికి తగినట్టు బుద్ధి చెప్పాలి. మూడ్రోజులు కన్నెత్తి చూడకుండా ఉండాలి. తెగులు కుదుర్తుంది. ఇలా ఆలోచిస్తున్న సుబ్బులుకి ఇంకో సందేహమూ వొచ్చింది, శ్రావణం వొచ్చినంత తేలిగ్గా ఆయనొస్తాడా? రాకపోతే! అప్రాకపోతే?–సుబ్బులు లేచి కూర్చుంది.

ఏం చెయ్యాలి? భోజనం మానేయాలి. బామ్మ 'శ్రావణమాసం నోము'



అంటుంది. నావల్ల కాదనాలి.

'ఆయన దగ్గరికి పంపించేయి; నే నొక్క క్షణం ఉండను. వేన్నీళ్లలో దిగుతానంతే! నన్ను చంపుకు తినకు' అంటే బామ్మ లొంగి తీరుతుంది. నాన్నతో చెబుతుంది నాన్న అమ్మకి చెవి నేస్తాడు, తనచెవి మెలేస్తుంది అమ్మ. కచ్చితంగా చెప్పేస్తాను 'నేను వెళ్లాలి. నే నాయన పెళ్లాన్ని, నాన్న నోదిలి పెట్టి నువ్వు బతగ్గలవా? నేవెళ్లితీరాలి'

'నీ ఇష్టం' అంటుంది అమ్మ — 'నీ ఖర్మం' ఉరుస్తుంది బామ్మ.

'మీ ఇష్టం వచ్చినట్టు ఏడవండి' అంటాడు నాన్న.

సుబ్బులు మళ్లీ పక్క మీద వాలి పోయింది.

అక్కడకి ఉత్తరం పత్తరం లేకుండా వెళ్లి ఆయనగార్ని ఆశ్చర్యంలో ముంచే యాలి.

'సుబ్బులూ నువ్వే వొచ్చావా? నే నొద్దామనుకుంటున్నాను' అంటారాయన. అబద్ధం! నేను నమ్మను.

'మిమ్మల్నింకా నమ్మకుసేడవమన్నారా?'

'సుబ్బులూ' ఆయన కంఠం వొణుకు తుంది.

'నా సంగతేం మీకేం తెల్సు?' తన కంఠం మాత్రం?

'నన్ను క్షమించు సుబ్బులూ' ఆయన దగ్గర కొస్తూంటారు దొరక్కుండా ఏడుగులు వెనక్కేసి 'మీతెం పువ్వారం వేయక్కర్లేదు. మీ వ్యవహారం నాకెప్పుడో తెల్సు. నాతో మాట్లాడకండి పొండి!' అంటుంది. సుబ్బులుకి మళ్లీ వొచ్చింది సందేహం.

'నువ్వే పో అంటే? అవున్నువ్వే పో నా ఇంట్లోంచి' అంటే?— సుబ్బులు లేచి సరిగ్గా కూచుంది.

ఆయనంత మాటంటారా? ఏమో అంత మాటా అనేసి వీధిలోకి గెంటేసి గడియెట్టేసుకుంటే ఆ దిక్కుమాలినచోట తనేం చేయగలదు? అంతదూరంలో తన పాట్లు ఇక్కడి వాళ్లకెలా తెలుస్తాయి?

'ఛీ ఇలా ఆలోచిస్తున్నావేమిటీ? మా ఆయన చాలా మంచివారు నన్ను చూడ గానే 'వొచ్చావా సుబ్బులూ ఎన్నేళ్లయింది నిన్ను చూసి' అంటూ ఊహూ ఇదయి పోతరు రెణ్ణెల్లా రెండేళ్లయినట్టు తనకే అనిపిస్తూంటే ఆయనలా అనడంలో విడ్డూరం ఏముందీ?

ఇలా ఆలోచిస్తూనే గడిపేసింది చాలా రాత్రి. కోడికూత వేళ పట్టిన కునుకు ఏడపైతుంటే బామ్మ బొబ్బలతో ఎగిరి పడ్డ పోయింది.

'శ్రావణం వొచ్చిందే అమ్మలూ, లేచి మొహం కడక్కో!'

సుబ్బులు సుబ్బారావు ఫొటో కేసి చూసి తలుపు తీసింది

'అప్పుడే ఏడయిందే బామ్మా' అంది గడియారం కేసి చూస్తూ.

'కళ్లెర్రగా ఉన్నాయి—ఏడిచావా తెల్లార్లూ?'

బామ్మని తప్పించుకుని పెరట్లోకి వెళ్లింది. మొహం కడుక్కుంటూంటే బామ్మ వెనకనుంచొచ్చి 'మీ ఆయ నొచ్చాడే పిల్లా!' అంది. సుబ్బులు వెనక్కి తిరగలేదు. తిరుగుతే —

'చీకట్లో గుడ్డిమొగుణ్ణి చూసుకున్నా వోయ్' అంటుందని భయం. ఆషాఢం వొచ్చిం దగ్గర్నుంచీ ఆవిడగారు అదే పాట. సుబ్బులి ఏడుమొహం ఆవిడకి ముద్దుగాబోలు. సుబ్బులు కిక్కురు మనక పోవడంతో ఆవిడ ముందు కొచ్చింది.


'నిజమేనే అమ్మలూ! గంటయింది వొచ్చి. ఆషాఢం ఇంకా మిగిలుందని వీధి గదిలోనే ఉండమన్నాం పాపం రెండురోజు ల్నుంచీ ప్రయాణంలో నలిగిపోయాడు. రాక్షసిబొగ్గులా అయిపోయాడు. ఇప్పుడే పడుం వాల్చాడు.'

సుబ్బులి మొహంలో పగలే మెరుపు విరి సింది. మొహం తొర్చేసుకుని ఒక్క ఉరు కులో వాకిట్లో కొచ్చేసింది.

'ఉండొసే సుబ్బా! వద్దాటుతేగాని ఆషాఢం వొదల్దుట' వెనకాల్నుంచి బామ్మ వేళాకోళం చేసింది. సుబ్బులు దాన్ని సీరియస్‌గా తీసుకుని 'ఆషాడం కాదు నా శ్రాద్ధం! నువ్వు దాని పేరెత్తితే నన్ను చంపుకు తిన్నట్లే' అనేసి వీధిగదిలో కొచ్చి గడియ పెట్టేసుకుంది, 'నిజమే! ఆయనే!' కళ్లు తుడుచుకుని మళ్లీ చూసింది నిజాన్ని సుబ్బులు. నిద్రోతున్న వాళ్లాయన మొహం చూడగానే రాత్రి అనుకున్నవన్నీ మర్చిపోయింది ఆమాట కొస్తే ఈ రెణ్ణెల్లా ఓ పీడకల క్రింద జమకట్టేసి పిడకల మీద పెట్టేసింది

'ఏమండీ మీరొచ్చేశారా... శ్రావణం వొచ్చేసింది లేవండీ' అన్లేపేసింది.

'లేవగానే మీ ఫొటో చూశాను. ఇప్పుడు మిమ్మల్నే నిజంగా చూస్తున్నాను లేవండీ!'



'సుబ్బారావు ఓ కన్ను మూసుకుని రెండో దాంతో చూసి 'సుబ్బులూ!' అన్నాడు.

'ఏవండీ?'

'నా ఉద్యోగం ఊడిపోయింది సుబ్బులూ రిట్రెంచిమెంటులో. ఇంక హైద్రాబాదు వెళ్ళక్కర్లేదేమో!' అన్నాడు మెల్లగా.

'లేవగానే ఎంత తియ్యటి కబురు చెప్పారండీ! మీరసలా వూరు వెళ్ళొద్దు ఆ వూరి నీళ్ళసలు మీ వొంటికి పడలేదు. చూడండి దవడలెంత పీక్కుపోయాయో!' అంది వాటిని చేతులతో రాస్తూ.

'మంచి ఉద్యోగం పోయింది నీకేం బాధ లేదా సుబ్బులూ?' అని అడిగాడు సుబ్బారావు.

'వెధవ ఉద్యోగం పోయిందని సంతోషించక బాధెందుకండీ? బావుంది కదూ మరీ చిన్న పిల్లల్లాగ! లేచి కూర్చోండి. ఇదీ మీ ఇల్లే అనుకోండి ఇక్కడే ఉండిపోదాం! నాన్నేమీ అనుకోడు నా తర్వాత ఆయన కెవరూ లేరు తెల్సా?' అంది తేలిగ్గా నవ్వేస్తూ.

సుబ్బులి మనస్సు నవనీతం అనుకున్నాడు సుబ్బారావు. అదిప్పుడు కరుగుతోంది. తనెన్ని అబద్ధాలాడినా నమ్మేసే స్థితిలో ఉందిప్పుడు సుబ్బులు, తనెంత బాధపెట్టాడిన్నాళ్ళూ ఈ పిచ్చిపిల్లని?


'నిన్నిక్కడింక ఉంచను. నాతో హైద్రాబాదు తీసుకెళ్ళిపోతాను. నా ఉద్యోగం పోలేదు సుబ్బులూ. నేను నిన్ను వంచించాను' అని అరిచేద్దామనుకున్నాడు.


సుబ్బులింకేమీ వినే స్థితిలో లేదు, అప్పటికే అతని చేతుల్ని పక్కకి త్రోసేసి దాచుకున్న కొంచెం కన్నీళ్ళతో అతని చొక్కా తడిపేస్తోంది.

'పాపం! సుబ్బులు...' అనుకున్నాడు సుబ్బారావు చేతులు ఆమెచుట్టూ ముడేస్తూ. ●

రంగుల రాట్నం

# పురికాస



జమ్మి కోనేటిరావు

ఈ పేరు ప్రత్యేకంగా ఒక జంతువుకు కూడా మనం ఉపయోగిస్తాం అంతేకాక దీనికి ఒక అపప్రథ కూడా ఉంది. దీని కాటు మనుషులకు ప్రమాదం అని. ఇది తప్పు. అయితే ఇది విషజంతువే కాని దాని విషప్రభావం చిన్న చిన్న పురుగుల మీదనే. సన్నని పొడవైన 15 జతల కాళ్ళుంటాయి. శరీరం అతి సున్నితంగా వుంటుంది. కాళ్ళు విరగకుండా, శరీరం దెబ్బ తినకుండా పట్టుకోవడం కూడా కష్టమే. చాలా చురుకయింది రాత్రుళ్ళు సంచరించి ఆహారం—బొద్దింకలు, పటం పురుగులు మొదలయినవి — సంపాదించుకొంటుంది. ఆ విధంగా మనకు ఉపయోగమే కదా.

దీని దగ్గర బంధువే మన జెర్రి. ఇంగ్లీషులో ఈ రెండిటిని శతపాదులు—సెంటిపీడులు— అంటారు. జెర్రి విషం మరి కొంచెం తీవ్రమయింది అయినా మనకు ప్రమాదం లేదు. ఇవీ మాంసాహారులే.

రోకలబండలు కూడ వీటికి సమీప వర్గమే వీటి కాళ్ళు జెర్రి కన్నా ఎక్కువ. అందుకే సహస్రపాదులు — మిల్లిపీడులు — అంటారు. ఇవి పూర్తిగా శాఖాహారులు పాదాలు ఎక్కువ ఉన్నా నడక నెమ్మదే భయం వేస్తే మాత్రం గుండ్రంగా చుట్టుకొని పోయి అచేతనంగా ఉండి పోతాయి కొన్ని గ్రంథుల స్రావ ఫలితంగా వీటి శరీరం ఒక అహితమైన వాసన విడుదల చేస్తాయి.